ప్రజాశక్తి

బుధవారం 8 జనవరి 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు

- సొమ్ము చెల్లిస్తేనే ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు
- స్థోమత లేక వెనుదిరుగుతున్న పేదలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రైవేటు ఆస్పత్రుల్లో రెండ్రోజులుగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. సొమ్ము చెల్లిస్తే చికిత్సలు చేస్తాం. ఆరోగ్యశ్రీ కింద సొమ్ము వస్తే మళ్లీ మీకు ఇస్తాం... ముందు నిర్ధేశిత సొమ్ములు ఉంటేనే చికిత్సలు, శస్త్రచికిత్సలు చేస్తాం.. అని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ ఉన్నా ఎంతో కొంత చెల్లిస్తేనే ఇప్పటి వరకు శస్త్ర చికిత్సలు అందుతున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే సొమ్ములతో పూర్తిస్థాయిలో నాణ్యమైన చికిత్సలు అందించలేమని, మీరు కొంత భరిస్తే మంచి వైద్యం ఇస్తామని రోగుల బంధువులను ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు కార్పొరేట్ ఆస్పత్రుల నిర్వాహకులు ఇబ్బంది పెడుతున్నారు. కొంత మంది ఆరోగ్యశ్రీ ఉన్నా అదనపు సొమ్ము చెల్లిస్తున్నారు. మరికొంత మంది ఆరోగ్యశ్రీలో ఎంత వరకు అందితే అంతవరకు చికిత్సలు, శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్నారు. అయితే ప్రభుత్వం తమకు బకాయిలు చెల్లించడం లేదని ఆరోగ్యశ్రీ చికిత్సలు చేస్తే నెట్‌వర్కు ఆస్పత్రుల నిర్వహాకులు ఉచిత చికిత్సలకు ససేమిరా అంటున్నారు. దీంతో సొమ్ము చెల్లించగలిగిన వారు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారు. స్థోమత లేని వారు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళు తున్నారు.

గతరెండు రోజులుగా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రులకు దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 190 ఆస్పత్రులు నెట్ వర్కు ఆస్పత్రులుగా ఉన్నాయి. నెట్‌వర్కు ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ చికిత్సలు,



శస్త్రచికిత్సలు చేసినందుకు ఇప్పటి వరకు దాదాపు రూ.300 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. వీటి కోసం ఆస్పత్రుల అసోషియేషన్ కొద్ది రోజుల క్రితం అల్టిమేటం ఇచ్చినా బకాయిలు విడుదల చేయలేదని, ఈ నేపథ్యంలో సర్వీసులు నిలిపివేసినట్టు కార్పొరేట్ ఆస్పత్రుల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వంతో చర్చల తరువాత కూడా ఆరోగ్యశ్రీ సేవలను పునద్ధరించేందుకు ఆస్పత్రుల నిర్వాహకులు సుముఖత వ్యక్తం చేయలేదని తెలిసింది. రూ.300 కోట్ల వరకు బకాయిలు ఉంటే రూ.50 కోట్ల వరకు చెల్లింపులకు ప్రభుత్వం అంగీకారం తెలపడంపై ఆస్పత్రి వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3 వేల కోట్లకు పైగా బకాయిలు ఉండగా కేవలం రూ.500 కోట్ల వరకు బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆస్పత్రి నిర్వాహకులు సంతృప్తి చెందలేదు. అంతేగాక ఏప్రిల్ ఒకటి నుంచి ఆరోగ్యశ్రీ స్థానంలో ప్రవేశపెట్టనున్న ఇన్సూరెన్సు పథకంపై కూడా వైద్య వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హైబ్రిడ్ మోడల్‌తో ఇన్సూరెన్స్ కంపెనీలకే లాభం అని కొంత మంది వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఆరోగ్యశ్రీ సేవలు ఎప్పటికి పునర్ధరిస్తారన్నదీ ఇంకా సమాచారం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

హైబ్రిడ్ మోడల్‌తో ప్రజలకు నష్టం : విడుదల రజిని



ప్రజలు అనారోగ్యం పాలైతే మానవతా దక్పథంతో ఆదుకోవాలే తప్ప ట్రస్ట్ మోడల్‌లో ఉన్న ఆరోగ్యశ్రీని హైబ్రిడ్ మోడల్‌లోకి మార్చడం తగదని వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. ఆమె మంగళవారం సాయంత్రం గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవని లాంటి పథకం ఆరోగ్యశ్రీ అని, ఈ పథకాన్ని ఒక సంక్షేమ పథకంగా చూడలేమని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 95 శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీ పథకం కింద లబ్ధిపొందుతుండగా 90 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ ట్రస్టు మోడల్ కింద సేవలు పొందుతున్నారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి పథకాన్ని అప్పగించాలని తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. లాభాపేక్షతో పని చేసే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరోగ్యశ్రీ ట్రస్టు పనులు అప్పగిస్తే ప్రజలకు ఎలా మేలు జరుగుతుందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ తర్వాత, వైద్యులు సూచించినంత కాలం విశ్రాంతి సమయంలో రోగికి రోజుకు రూ.225 లేదా నెలకు గరిష్టంగా రూ.5 వేలు చెల్లిస్తూ గత ప్రభుత్వం అందించిన సాయాన్ని కూటమి ప్రభుత్వం నిలిపేసిందన్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్

ప్రజాశక్తి - దాచేపల్లి



మండలంలోని పొందుగల రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీనివాసపురం గేటు వద్ద మంగళవారం తెల్లవారుజామున గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నడికుడి రైల్వే జంక్షన్ నుండి సోమవారం రాత్రి 11:30 గంటల సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని రాసి సిమెంట్ కర్మాగారంలో సిమెంటు లోడ్ కోసం నడికుడి నుండి బయలుదేరిన గూడ్స్ రైలు మార్గమధ్యంలో పొందుగల రైల్వేస్టేషన్లో క్రాసింగ్ రావటంతో వేరే లైనుపై ఆగింది. ఆ రైలు వెళ్లిన తరువాత బయలుదేరిన రైలు మెయిన్ ట్రాక్ ఎక్కే సమయంలో పట్టాలు తప్పి నిలిచిపోయింది. ఇది గమనించిన లోకోపైలెట్ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పట్టాలు తప్పిన భోగిని పక్కకు తప్పించారు. రైల్వే ట్రాక్ పనులను పూర్తి చేసి మెయిన్ లైనుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ సమయంలో తిరుపతి నుండి నడికుడి మీదుగా సికింద్రాబాద్ జంక్షన్‌కు వెళ్లాల్సిన నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌ను తెనాలి నుండి విజయవాడ మీదుగా హైదరాబాదుకు మరలించారు. అనంతరం హైదరాబాదు నుంచి వచ్చే నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, డెల్టా పాసింజర్ రైలును ఆలస్యంగా మిర్యాలగూడ నుండి నడికుడి మీదుగా మళ్లించారు. అనంతరం ఇతర రైళ్లు యథావిధిగా నడిచాయి. ఘటనా స్థలిని డిఆర్ఎ రామకృష్ణ పరిశీలించారు.

12 నుండి జిఎంసి సంక్రాంతి సంబరాలు

పే-8

రైతు సమస్యలపై 17న రాష్ట్రవ్యాప్త ధర్నా

విజయవాడకు తరలిరావాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 17న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రవ్యాప్త ధర్నాకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి రైతులు తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వడ్డేశ్వరంలోని కేబి భవన్‌లో రైతుసంఘం జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా జమ చేయలేదని, రబీ పంటలు సాగవుతున్న నేపథ్యంలో తక్షణమే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, దీనిపై చట్టం చేయాలని కోరారు. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం వారి రుణాలు మాఫీ చేయాలని, కేరళ రాష్ట్రం తరహాలో రుణమాఫీ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి, అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని కోరారు. వయసు మళ్లిన రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10 వేల పింఛను ఇవ్వాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ అంశాలపై చేపట్టే ధర్నాను రైతులు జయప్రదం చేయాలని కోరారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు మంజూరు చేయాలని, పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ పాడి రైతులకు ఇతర రాష్ట్రాల్లో ఇచ్చే మాదిరిగా లీటరుకు రూ.ఐదు బోనస్ కలిపి ఇవ్వాలన్నారు. పాడి గేదెల కొనుగోలుకు పాడి రైతులకు రుణాలు మంజూరు చేయాలని, రైతు బీమా పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా రైతుల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు కె.వెంకటేశ్వరరావు, కె.ఈశ్వరరెడ్డి, టి.బక్కిరెడ్డి, శివ, ఎం.శివసాంబిరెడ్డి, వి.భారతి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఇతర అధికారులు

కోడిపందేలు నిర్వహిస్తే కేసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోడి పందెలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. ఈ మేరకు వాల్ పోస్టర్‌ను నరసరావుపేటలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. కోండిపందేలు నిర్వహిస్తే జీవ, జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం చర్యలుంటాయన్నారు. పందేలను ఎక్కడ నిర్వహిస్తారో ఆ స్థలానికి చెందినవారూ శిక్షార్హులని చెప్పారు. సంక్రాంతి నేపథ్యంలో పందేలకు వీల్లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోడి పందేలపై ఎస్ఐ మెరుపు దాడి

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని మంచికల్లు అడ్డరోడ్డు సమీపంలో రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై ఎస్ఐ సిహెచ్ నాగార్జున మంగళవారం రాత్రి మెరుపు దాడి చేశారు. వరికోసిన పొలాల్లో కోడిపందాలు నిర్వహిస్తున్నారని తెలియడంతో తన సిబ్బందితో ఎస్ఐ అక్కడికి వెళ్లి ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు. 17 ద్విచక్ర వాహనాలు, రూ.9 వేలను స్వాధీనం చేసుకున్నారు.

ఇంధన రంగంలో అవకాశాలపై వివిఐటిలో సదస్సు

ప్రజాశక్తి - పెదకాకాని



నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (వివిఐటి) కళాశాలలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు మంగళవారం సదస్సు నిర్వహించారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడిన 'ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్'లో భాగంగా ఇంధన రంగంలో అవకాశాలపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య వక్తగా సిమెన్స్ ఎనర్జీ ఇన్డస్ట్రియల్ టర్బో మిషనరీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇంజనీరింగ్ (గ్యాస్ టర్బైన్స్) హెడ్ డాక్టర్ గిరిధర్ కుమార్ ధిన్నే హాజరై మాట్లాడారు. సాంకేతిక పురోగమనాలు, ప్రపంచ పర్యావరణ ఆందోళన కారణంగా ఇంధన రంగం గణనీయమైన మార్పులకు లోనవుతుందని, ఫలితంగా ఇంధన పరిశ్రమలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సంప్రదాయ, సంప్రదాయేతర శక్తి ఉత్పత్తి, వాడుక, ఇంధన శక్తి అన్వేషణ, వెలికితీత, శుద్ధి, ఇంధన సరఫరా, నిల్వ అంశాలను వివరించారు. గ్యాస్ టర్బైన్ వ్యవస్థ నిర్వహణలో విస్తృత అవకాశాలను ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్ రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాసరావు, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.వి.నరేష్ బాబు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రానికి ఎస్‌బిఐ వైద్య పరికరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆధ్వర్యంలో రూ.3 లక్షలతో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చారు. వీటిని బ్యాంక్ నరసరావుపేట రీజినల్ కార్యాలయం మేనేజర్ మల్లికార్జునరావు మంగళవారం అందించారు. వైద్యాధికారి పి.జగన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయా వ్యాధులతో వచ్చే పేదలకు అవసరమైన పరికరాలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నాయీబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని చాగంటివారిపాలెం జగన్నాథస్వామి దేవాలయ ఆవరణలో మండల నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ పాల్గొని మాట్లాడారు. దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల వేతనాన్ని సిఎం చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. ప్రతి దేవాలయ ట్రస్ట్ బోర్డులో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తూ గత టిడిపి ప్రభుత్వం ఇచ్చిన జీవో అమలుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం గంగాధర్‌ను సన్మానించారు. టిడిపి మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నాయీబ్రహ్మణ నాయకులు జి.నరసింహారావు, కె.రఘురామయ్య, టి.పెద్దకేశవులు, పి.సుబ్బారావు, ఆర్ఎంపీ డాక్టర్ శివరామకృష్ణయ్య, బాలకృష్ణ, ఆర్.శ్రీనివాసరావు, పి.ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆరోగ్య పింఛన్లపై వైద్య బృందం విచారణ



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని లింగంగుంట్లలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పున:పరిశీలనలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. లబ్ధిదార్ల స్థితిగతులు, ఆరోగ్య పరిస్థితిని తనిఖీ బృందం పరిశీలించింది. అనంతరం కలెక్టర్ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. 10 తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి బడికి తీసుకురావాలన్నారు. వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి హెచ్ఎంతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి, ఎంపిడిఒ టివి కృష్ణ కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మంచానికే పరిమితమైన పింఛనుదారుల అర్హతను ప్రత్యేక డాక్టర్ల బృందం మంగళవారం తనిఖీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పక్షవాతం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో మంచానికే పరిమితమై రూ.15వేలు చొప్పున పింఛను పొందుతున్న లబ్ధిదారులు పట్టణ పరిధిలో 20 మంది ఉన్నట్లు కమిషనర్ వివరించారు. వీరిని మంగళవారం సాయంత్రం కమిషనర్ వేణుబాబు ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గోపాలక్రిష్ణ, డాక్టర్ ఎబిఎస్ శ్రీనివాసరావు, వేస్లీ



పరిశీలించారు. వీరి స్థితిని లబ్ధిదార్ల ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా వైద్య నిపుణుల బృందం తమ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపుతున్నట్లు వివరించారు.

దాచేపల్లి మండలంలో నేడు తనిఖీ

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య పింఛన్లు పొందేవారిని బుధవారం విచారణ చేయనున్నట్లు ఎంపిడిఒ రత్నం మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ప్రత్యేక వైద్య బృందం ఆరోగ్య పెన్షన్ (బెడ్ రెస్ట్) పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల ఇంటికెళ్లి సదరన్ సర్టిఫికెట్ లేదా వైకల్య ధ్రువపత్రాలను పరిశీలిస్తారని, వీరికి లబ్ధిదార్లు సహకరించాలని కోరారు.

అంధుల పాలిట ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని 12 నుంచి 6 చుక్కలకు కుదించి అంధుల పాలిట ఆరాధ్య దైవంగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కొనియాడారు. ఈ నెల 4 వ తేది నుండి లూయిస్ బ్రెయిలీ జయంతి వారోత్సవాల సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు అధ్వర్యంలో లూథరన్ బ్లైయిండ్ హై స్కూలులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి జిల్లా కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ 1809 సంవత్సరం జనవరి 4 పారిస్‌కు తూర్పున 20 మైళ్ల దూరంలో చిన్న గ్రామంలో జన్మించారన్నారు. బ్రెయిలీ తల్లిదండ్రులు చేస్తున్న పనిలో నిమగ్నమై ఉండగా ఆ సమయంలో కత్తితో ఆడుతుండగా కత్తి చివరి భాగంగా తన కంటికి తగలడం వల్ల చిన్న వయసులోనే తన చూపును కోల్పోయాడన్నారు. అయినా నిరాశ చెందకుండా తోబుట్టువులతో కలసి పాఠశాలకు వెళ్లి చదువును కొనసాగించారని చెప్పారు. లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని 12 నుంచి 6 చుక్కలకి కుదించి అంధుల పాలిట ఆరాధ్య దైవంగా నిలిచారని, స్పర్శ కోడ్ వ్యవస్థను అభివృద్ధి చేయడం వల్ల నాటి నుండి నేటి వరకు అంధులు ఉన్నతి స్థితిలో నిలిచారన్నారు. అనంతరం బ్రెయిలీ క్యాలెండర్ ఆవిష్కరించారు. బ్రెయిలీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు కిట్‌లు, ల్యాప్‌టాప్‌లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ, విద్యార్థులు, వివిధ విసిఎ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బ్రెయిలీ విగ్రహానికి పూల మాలేస్తున్న పల్నాడు కలెక్టర్



ధనుర్మాస వ్రత మహోత్సవంలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి శ్రీశైలనగర్‌లోని బాపూజీ విద్యాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత మహోత్సంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళశారం లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరి లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, కొండపైన ఉన్న పానకాల నరసింహ స్వామి, విజయకీలాద్రి క్షేత్రం ఇటువంటి ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకోవడం చాలా మంచిదేన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి ధన్యవాదాలు చెప్పారు.

అధికారులకు యాక్ట్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తెనాలి : అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆళ్లమూడి ప్రభాకర్ రావు అధ్యక్షతన సభ్యుల బృందం మంగళవారం వివిధ శాఖల అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తొలుత తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, డీఎస్పీ బి.జనార్ధన రావు, కమిషనర్ బి.శేషన్నకు శుభాంక్షలు చెప్పారు. సీనియర్ అసిస్టెంట్ ఎస్.జగన్‌మోహన్‌రావు, న్యాయవాది ఎస్.మురళీధర్, ఎ.కీర్తి ప్రకాష్, ఎన్.రవి పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుంటే ప్రాణాలకు ముప్పు



వాహనదారులకు హెల్మెట్ అందజేస్తున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బబిత తదితరులు

ప్రజాశక్తి - తుళ్లూరు

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బబిత అన్నారు. హెల్మెట్ ధరించటం ద్వారా సురక్షితంగా వాహనదారులు గమ్య స్థానాలు చేరవచ్చునని, ప్రాణాలు రక్షించు కోవచ్చని చెప్పారు. తుళ్లూరు డిఎస్‌పి మురళీకృష్ణ, సిబ్బందితో కలిసి స్థానిక హైకోర్టు వద్ద హెల్మెట్ వాడకంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బబిత మాట్లాడుతూ చాలామంది ఏమీ కాదులే అనే నిర్లక్ష్యంతో ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించటంలేదని, ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్న సంగతి మరువవద్దని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే శిక్షలు కఠినంగా అమలు చేస్తామని చెప్పారు. ద్విచక్రదారులు వాహనం నడిపేటప్పుడు వారి కుటుంబ సభ్యులు వారిపైన ఆధారపడి ఉన్నారన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని సూచించారు. హైకోర్టు న్యాయసేవల కమిటీ కార్యదర్శి జి.మారి మాట్లాడుతూ చాలామంది హెల్మెట్ ఉన్నప్పటికీ దానిని వాహనంపై ఉంచి ధరించకుండా వాహనం నడుపుతున్నారని, ఎవరైనా అధికారులు వాహనదారులను ప్రశ్నిస్తే కంగారులో హెల్మెట్‌లను సరిగ్గా ధరించక పోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. డిఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ రూ.10 వేలతో సెల్ ఫోన్ కొంటేనే దానికి రక్షణ కోసం స్క్రీన్ గార్డ్ వేస్తున్నారని, అంతకంటే విలువైన ప్రాణాలు రక్షించుకోవటం కోసం హెల్మెట్ మాత్రం ధరించడంలేదని అన్నారు. ప్రాణాల రక్షణ కోసం హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, ఇక నుంచి శుభకార్యాలకు, పుట్టిన రోజు సందర్భంగా ఇతరులకు గిఫ్ట్‌గా హెల్మెట్ ఇస్తే అది అనేక మంది ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కొంత మంది హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమరరంగేశ్వరరావు, తుళ్లూరు ట్రాఫిక్ సిఐ బి.కోటేశ్వరరావు, అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.జేజేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ అన్నారు. కాజా గ్రామ టోల్గేట్ వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెంట్ ధరించడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు.



వాహనదార్లలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No. 19 / 2024

Between :
M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Ongole-II- Branch, Rep. by its Manager (Legal) cum GPA Holder., - DISPUTANT

And

Pydipaga Raja Rao, & 3 others - OPPONENTS

Notice

To,
Opp-3. **Kolusu Govardhan,**
S/o. **Kolusu Venakteswara Rao,** aged about 36 years R/o: D.No.2-14-307, 8th lane, Syamala Nagar, Guntur, Pattabhipuram(Guntur), Guntur Dist, 522006.W/as: AEE,ID No.1072073, O/o: Transmission Corporation of Andhra Pradesh Limited,Guntur, Guntur Dist.

Whereas the above named disputant has instituted a claim for recoveryof **Rs.14,51,525/- (Rupees Fourteen lakh Fifteen one thousand Five Hundred and Twenty five only)** against you, you are hereby Summoned / Notice to appearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson on the **21/01/2025** at O/o Deputy Registrar Of Chits, Ongole,10.30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No. 25/ 2024

Between :
M/s. Shriram chits (India) Pvt Ltd., formerly known as Shriram Chits Pvt Ltd, Ongole-II- Branch, Rep. by its Manager (Legal) cum GPA Holder., - DISPUTANT

And

Namburi Venkata Rama Rao &1 others - OPPONENTS

Notice

To,
Opp-2. **Kranti Narasimhulu,**
S/o. **Venkata Subbaiah,** aged about 57 years, R/o: Flat no.202, Brundavan Paradise, Brundavan gardens 4th line, guntur, Guntur Dist. 522006.

Whereas the above named disputant has instituted a claim for recoveryof **Rs.5,63,159/- (Rupees Five lakh Sixty three thousand one-hundred and Fifty nine only)** against you, you are hereby Summoned/Noticetoappearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson onthe **21/01/2025** at O/o Deputy Registrar Of Chits, Ongole,10.30 A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
S.O.P No. 100 / 2024

BETWEEN :
Malisetty Lalitha Kumari,W/o.Late Malisetty Rajendra Prasad,R/o.Door No. 77-144, Chamarthivari street, Ward No. 13, Guntur Town East, Guntur District. ... Petitioner

And

1)Anumalasetty Sindhura,W/o.Anumalasetty Chaitanya, D/o.Late Malisetty Rajendra Prasad, R/o. D.No.23-7-25, R.Agraharam, Guntur Town & Dist., 2) Potti Sravani,W/o.Potti Eswara Venkata Sai Yaswanth Kumar, D/o.Late Malisetty Rajendra Prasad, R/o.Door No.8-11-108B, 7/1 Line, Nehru Nagar, Guntur Town & Dist., 3)Mocherla Sushma W/o.Venkata Subba Rao, D/o.Late Malisetty Rajendra Prasad, R/o.D.No.18-21-16/2, Hastam Beedi Street, Sangadigunta, Guntur Town & Dist., 4)KFIN Technologies Limited, Unit:Reliance Industries Ltd., Selenium Tower B.Plot No.31 & 32, Gachibowli, Financial District, Hyderabad-500032. ...Respondents

పైనెంబరు యస్.ఓ.పి.లోని పిటీషనరు,మలిశెట్టి రాజేంద్రప్రసాద్ గారు జీవించియున్న కాలంలో 4వ రెస్పాండెంటు కంపెనీలో 400 షేర్లు కొనుగోలుచేసి ఎటువంటి వ్రాతపూర్వక ఏర్పాట్లు చేయకుండానే మరణించినందున సదరు రాజేంద్రప్రసాద్ యొక్క డెత్ బెనిఫిట్స్ అయిన 4వ రెస్పాండెంట్ యొక్క కంపెనీలోని షేర్లు వగైరాలు పొందుటకు పిటీషనరు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలుచేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.24-01-2025**కి వాయిదావేసినారు. కావున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతర ములు వగైరాలు ఉన్నచో వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

యరసాని అజయ్‌కుమార్, గొబ్బూరి సురేష్
పిటీషనరు తరపు అడ్వకేట్స్, గుంటూరు, సెల్: 9988779202



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ శ్రీనివాసరావు

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు - బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆటో ఎక్కిన మహిళను బెదిరించి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్న కేసులో ఇద్దరు ఆటో డ్రైవర్లను సత్తెనపల్లి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లోమంగళవారం రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రంగా కాలనీలో వంటలు చేసుకునే మొగిలిశెట్టి మల్లేశ్వరి అమరావతిలో వంటలు చేసేందుకు గత నెల 26న తెల్లవారుజామున బస్టాఫ్‌కు వచ్చింది. ఈ క్రమంలో ఆటో వెళుతుందని తమ్మిశెట్టి వినోద్, నన్నెబోయిన చిరంజీవులు మహిళను ఆటోలో ఎక్కించుకుని సత్తెనపల్లి శివారుతో బెదిరించి ఆమె వద్ద ఉన్న 12 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకుని పారిపోయారు. మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి వారిని అరెస్టు చేశారు. వారి వద్ద ఉన్న ఆటోను సీజ్ చేసి రూ.90వేలు విలువైన 12 గ్రాముల బంగారు ఆభరణాలు రూ.1050 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ అమినుద్దీన్ , కానిస్టేబుల్ ఓర్చు శ్రీనివాసరావు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు హోం గార్డు నాగరాజు నాయక్ లను అభినందించారు. ముదాయిలను కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

భార్య, భర్తల మధ్య వచ్చిన మనస్పర్థల నేపథ్యంలో భార్య మరికొందరి సాయంతో భర్తను హత్యచేయించాలనుకున్న సంఘటన వివరాలను పోలీసుల తెలిపారు. మంగళగిరి మండలం ఎర్రబాలెంలో చిన్న వ్యాపారం చేసుకునే మహిళకు విజయవాడకు చెందిన వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆస్తుల పత్రాలను, బంగారాన్ని విక్రయానికి సదరు వ్యక్తికి ఇవ్వడమేకాక, అతని ద్వారా రౌడిషీటర్ సాయంతో భర్తను అంతమెందించాలనుకుంది. ఈ క్రమంలో భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేసి సదరు మహిళను, ఆమెకు సాయం చేసిన వ్యక్తిని, రౌడీషీటర్‌ను అరెస్టు చేశారు. మంగళగిరి కోర్టు వారికి 14రోజులు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు.

500 గ్రాముల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని మహానాడు ప్రాంతంలో మంగళవారం రాత్రి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. యువకుడు వద్దనుండి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని, అరెస్టు చేశారు. అనంతరం నిందితుడి పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఈపూరు : కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన గంజనబోయిన లింగయ్య (57) సోమవారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో సాయంత్రం వరకు గాలించిన ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అంగలూరు మేజర్ కాలువ మెట్ల వద్ద గొడ్డలి, చెప్పులను గుర్తించిన బంధువులు కాలువ వెంబడి గాలించగా నీటిలో తేలియాడుతూ లింగయ్య మృతదేహం కనిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య ఆదేమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇసుకలోడుతో ప్రాతూరు వైపు నుండి వస్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామ పరిధిలోని అపర్ణ బహుళ అంతస్తుల భవనం ఎదురుగా, బాటమ్స్ బార్ సమీపంలో చోటుచేసుకుంది. దీంతో విద్యుత్ స్తంభం పక్కకు ఒరిగింది. వందలాది వాహనాలు రద్దీగా ప్రాతూర్ రోడ్డు వైపు నిత్యం తిరుగుతూ ఉంటాయి. ఈ ఘటన జరిగినప్పుడు ఎవ్వరికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. ట్రాక్టర్ వేగం ఇంకాస్త ఎక్కువగా ఉంటే పంట కాలవలోకి దూసుకెళ్లే ప్రమాదం జరిగి ఉండేది. ఈ ఘటనతో మూడు గంటల పాటు కుంచనపల్లి గ్రామ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు క్రేన్ సహాయంతో పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని యధావిధిగా సరి చేసి, విద్యుత్ పునరుద్ధించారు.



కార్యక్రమాన్ని ప్రారంభించిన జనసేన, టిడిపి నాయకులు

తాడేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

జనసేన నాయకులు జొన్న రాజేష్, టీడీపి నాయకులు గాదె వినయ్ ఆధ్వర్యంలో ఎంటిఎంపి పరిధిలోని ఉండవల్లి దేవుడు మాన్యం గ్రౌండ్లో తాడేపల్లి సూపర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గంజి చిరంజీవి, టీడీపీ తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రానున్న రోజుల్లో తప్పకుండా అమలుపరుస్తామని అన్నారు. జనసేన పార్టీ మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి, 19 వ వార్డ్ అధ్యక్షులు కాసమని దినేష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, టీడీపి నాయకులు తోట సాంబశివరావు,జాతీయ కాపు సంఘం ఉపాధ్యక్షులు,యర్రం శెట్టి రాము పాల్గొన్నారు.



32వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గత 32 సంవత్సరాలుగా ఎసిసి కార్మికులు తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని, అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్న, కోర్టు తీర్పు ఇచ్చినా కూడా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలక పక్షాలు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని, ఎసిసి కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్ ఆవేదన వెలబుచ్చారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షలు 34వ రోజుకు చేరాయి. ఈ దీక్షలను ఎసిసి కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, రాజధాని రైతు సంఘం నాయకులు టి బక్కిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎసిసి కార్మికులకు నష్టపరిహారం అందించేందుకు, న్యాయం చేసేందుకు చొరవ చూపలేదని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఎసిసి కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దీక్షలలో పల్లె పోగు జోసెఫ్, శీలం శంకర్రావు, కూరపాటి వెంకట మోహనరావు, కుంభాల వెంకటేశ్వర్లు, కుంభాల డేవిడ్ రాజు దీక్షలలో కూర్చున్నారు. ఈ దీక్షలకు మద్దతుగా బూరగా అంకయ్య, ఎం ఆశీర్వాదం, బి సూర్యప్రకాష్, కే ఆదినారాయణ, వి శాస్త్రి, సిహెచ్ పిచ్చయ్య, వై సాంబయ్య, రమాదేవి, శారమ్మ,దుర్గ భవాని, ఇమాంబి, శివకుమారి, మల్లేశ్వరి, హనుమంతరావు, గోపి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

నోటీస్ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)వారి కోర్టు లో
ఐ.పి నెంబర్ 54/2024

BETWEEN:-
అంగడి రాణి .... పిటీషనరు
మరియు
కొండారెడ్డి శ్రీకాంత్ మరియు 9 మంది...రెస్పాండెంట్స్

To
1 R1:- కొండారెడ్డి శ్రీకాంత్ తండ్రి రాజు
R/o నడిగడ్డ గ్రామము
2 R2:- దేవర ఏసుపాదం తండ్రి దావీదు
R/o నడిగడ్డ గ్రామము .
3 R3:- వల్లెపు సుబ్బారావు తండ్రి ఏసులు
R/o నడిగడ్డ గ్రామము.
4 R4:- అంగడి పవన్ తండ్రి దానయ్య
R/o నడిగడ్డ గ్రామము.
5 R5:- మొగిలి మోషే తండ్రి పెద్ద మొగిలయ్య
R/o నడిగడ్డ గ్రామము .
6 R6:- దేవర పూర్ణ తండ్రి చిన్న వరగయ్య
R/o నడిగడ్డ గ్రామము .
7 R7:- దేవరకొండ శాంతయ్య తండ్రి చిన్న పోలయ్య
R/o రెడ్డిపాలెం (మెల్లవాగు) గ్రామము
8 R8:- మొర్రి లక్ష్మీ భర్త నాగరాజు
R/o గిద్దలూరు టౌన్
9 R9:- శ్రీ సాయి కృష్ణ జువెలర్స్,
R/o వీరన్న నంద్యాల టౌన్
10 R10:- మనుపాటి రవి కుమార్
R/o నరసరావుపేట టౌన్

ఇందలి పీటీషనర్ పై తెలిపిన కోర్టు నందు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు పై పిటీషన్‌ను మీ పైన దాఖలు చేసి యున్నాడు. సదరు ఐ.పి పిటీషన్ పై మీకు ఏమైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్న యెడల వాయిదా రోజు అనగా ది 21.01.2025 న మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ ఉదయం 10.30 ని॥ లకు కోర్టు నందు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు/అభ్యంతరాలు కౌంటర్ రూపంలో దాఖలు చేసుకోవలసినది. లేని యెడల మీ పరోక్షములో ఐ.పి పిటీషన్‌ను తీర్మానించుట జరుగునని ఇందు మూలముగా శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియ చేయడమైనది.

వాయిదా తేదీ 21.01.2025

ఇట్లు
కె.హైమానందరావు
న్యాయవాది
నరసరావుపేట.
ఫోన్ **9299205400**

నోటీస్ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
ఐ.పి. నెంబర్ 55/2024

BETWEEN:-
అంగడి గోపి ..... పిటీషనరు
మరియు
సయ్యద్ ఫక్రుద్దీన్ మరియు 9 మంది ...రెస్పాండెంట్స్

To
1 R1:- సయ్యద్ ఫక్రుద్దీన్ C/o విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ Pvt. LTD వినుకొండ బ్రాంచ్
2 R2:- దేవరాయ విజయ్ తండ్రి పున్నయ్య
R/o నడిగడ్డ గ్రామము .
3 R3:- మాదగాని నాగరాజు తండ్రి ఏసురత్న
R/o నడిగడ్డ గ్రామము.
4 R4:- దేవర వెంకటేశ్వర్లు తండ్రి ఆనందరావ్
R/o నడిగడ్డ గ్రామము.
5 R5:- ఉల్లిగడ్డల ఎల్లమంద తండ్రి వెంకయ్య
R/o గుత్తికొండ గ్రామము .
6 R6:- వుయ్యాల రోగయ్య తండ్రి ముత్తయ్య
R/o కొండ్రముట్ల గ్రామము .
7 R7:- అంగడి గోవిందరాజులు తండ్రి కోటేశ్వరరావ్
R/o కందుకూరు టౌన్
8 R8:- దాసరి సాగర్ తండ్రి నాగేశ్వరరావ్
R/o ఓబులేసుని పల్లి గ్రామము .
9 R9:- దేవరాయ ప్రభుదాసు తండ్రి శ్రీను
R/o రెంటాల గ్రామము .
10 R10:- మొగిలి కోటమ్మ భర్త పెద్ద పుల్లయ్య
R/o కారుమంచి గ్రామము .

ఇందలి పిటీషనర్ పై తెలిపిన కోర్టు నందు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచు పై పిటీషన్‌ను మీ పైన దాఖలు చేసియున్నాడు సదరు ఐ.పి పీటీషన్ పై మీకు ఏమైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్న యెడల వాయిదా రోజు అనగా ది 21.01.2025 న మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ ఉదయం 10.30 ని॥ లకు, హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు /అభ్యంతరాలు కౌంటర్ రూపంలో దాఖలు చేసుకోవలసినది లేని యెడల మీ పరోక్షములో ఐ.పి పిటీషన్‌ను తీర్మానించుట జరుగునని ఇందుమూలంగా శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియ చేయడమైనది

వాయిదా తేదీ 21.01.2025

ఇట్లు
కె.హైమానందరావు
న్యాయవాది
నరసరావుపేట.
ఫోన్ **9299205400**

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o Yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur(D), A.P.-522201. Ph : 0863-2958557, 9281029467

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
	Mrs Deevi Venkata Krishna Kumari W/o Deevi Pardha Saradhi Doraswamy Ayyangar GL No. 85395 Mobile No. 8978056736 Mr. Agnihotram Srinivasa Ayyangar S/o Agnihotram Anjaneyacharyulu GL No. 78500 Mobile No : 9866320277 Mrs. Agnihotram Krishna Tulasi W/o Agnihotram Srinivasa Ayyangar GL No. 78508 Mobile No. 9866320277 Mr.Agnihotram Lakshmi Vishnuvardhan Ayyangar S/o Agnihotram Srinivasa Ayyangar App No. 93032 Mobile No. 9121421621	A) An extent of 509 Sq. yards of site along with ACC Sheet roofed shed located at D. No. 202-2 Dr.No. 5-27/1 Pallekona Village, Rachuru Panchayat, Bhattiprolu Mandal, Bapatla Dist. B) An extent of AC 0.50 cents of magani land D No. 165/1A Pallekona Village, Rachuru Panchayat, Bhattiprolu Mandal, Bapatla Dist. **Value : Rs. 20 Lacs**

Guntur
Dt. 07/01/2025

Branch Manager
Sd/- DVS PAVAN KUMAR
Cell : 9281029467

కాలేజీల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రజాశక్తి- మాచర్ల

మహిళలలోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు నిర్వహించారని మాచర్ల ఎక్సైజ్ సీఐ వెంకటరమణ అన్నారు. సంక్రాంతి నేపథ్యంలో స్థానిక న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళలకు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు గ్రామాల నుండి 200 మంది పాల్గొన్న ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.10 వేలు నగదు కొత్తమాసు విజయలక్ష్మి గెలుపు పొందారు. రెండో బహుమతి రూ.7,500 గురజాలకు చెందిన కొండేటి ఉమా, మూడో బహుమతిగా రూ.5 వేలు కె.విజయలక్ష్మి సాధించారు. కన్సోలేషన్ బహుమతులు కె.అంజలి, పి.నవ్య, జి.సురేఖకు రూ.వెయ్యి చొప్పున అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ వెంకటరమణ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగని, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసిన న్యూటన్స్ కళాశాల యజమాన్యం, అధ్యాపకులను అభినందించారు. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, జున్నా పద్మావతి అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ముగ్గులు పోటీలు నిర్వహించగా 140 మంది పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థినులు ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థినుల ఉత్సాహం, ఆసక్తి సృజనాత్మకతను, కళా నైపుణ్యత, సందేశాత్మకంగా ముగ్గులను వేసిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి మూడు స్థానాల్లో చల్ల అలేఖ్య ఎస్.రెడ్డిదీపి మధిర గాయత్రి నిలిచారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, వైస్ ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, టిపిఒ ఎం.బాలకోటేశ్వరరావు, పీడీ ఈదర ఆదిబాబు, కళాశాల రోటరాక్ట్ క్లబ్ బందం పాల్గొన్నారు.



నరసరావుపేట మండలం కోటప్పకొండ రోడ్డులో గల నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. సంబరాల ప్రారంభ సూచికగా భోగి మంటలను వెలిగించి విద్యార్థులు నృత్యాలు చేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్, మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ ప్రతిష్టను పెంచే విధంగా దేశ సంస్కృతీ సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కళాశాలలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం రంగోలీ, త్రీడీ ఆర్ట్ ప్రింటింగ్, సంప్రదాయ వస్త్రధారణ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పల్లె ముగ్గులు, హరిదాసులు పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, ఎన్ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ ప్రసాద్, ఎన్ఐపిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, పీడీ ఎల్.కృష్ణారెడ్డి వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మార్చి నాటికి 2 వేల మందికి స్వయం ఉపాధి రుణాలు : పల్నాడు కలెక్టర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో మార్చి నాటికి 2 వేల మందికి స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బిసి కార్పొరేషన్ ఈడీ మయూరి, ఎల్డీఎం రాంప్రసాద్‌తో మంగళవారం డిసిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1000 మందికి పైగా బీసీలకు, మరో వెయ్యి మంది ఈబీసీ, అగ్రకులాలకు (కమ్మ, రెడ్డి, కాపు, బ్రాహ్మణ, ఆర్య వైశ్య, క్షత్రియ) స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేయాలన్నారు. 3 నెలల కాలంలో మొత్తం రూ.50 కోట్లతో స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. రేషన్ కార్డు కలిగి, రుణాలు ఆశించిన వారితో ఈనెల 8 నుంచి 16 వరకు ఓబీఎంఎంఎస్ (ఆన్‌లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్ మెంట్ సిస్టం)లో రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్నారు.




డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి - రెంటచింతల : డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఆ దిశగా టీచర్లు విద్యార్థులను చైతన్యం చేసేలా పని చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు.మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలిపే పోస్టర్లను విడుదల చేశారు. వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి నాబార్డు ద్వారా రూ.4.5 కోట్ల మంజూరయ్యాయని, 447/3 సర్వే నెంబర్లో 5 ఎకరాలు కేటాయించాలని తహశీల్దార్ నగేష్‌ను కోరారు. విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులు, గ్లాసు ప్లేట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన పిరమిడ్స్‌ను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ఎంఈఓ శివనాగేశ్వరరావు, ఎంపీడీవో సరోజినీ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ మంజులరెడ్డి, ప్రిన్సిపాల్ మోహన్, టిడిపి మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి సుమంత్ రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణల కోసం తీర్మానం పెట్టాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కౌన్సిలర్లకు మంగళవారం వినతిపత్రాలిచ్చారు. దీనిపై కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ చెప్పారు. వినతిపత్రాలు ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ, నాయకులు జి.శంకర శ్రీనివాసన్, ఎం.ప్రసన్న, కె.కోటేశ్వరరావు, నస్రుద్దీన్, న్యాయవాది అంజిరెడ్డి తదితరులున్నారు.



ఉద్యోగాలిప్పిస్తామంటూ వసూళ్లు చేస్తే తాట తీస్తాం

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఎయిర్ పోర్టుల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఉద్యోగాలిప్పిస్తామంటూ ఎవరైనా తారసపడితే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేదా నేరుగా తన దృష్టికి తేవాలని చెప్పారు. ఎమ్మెల్యే కార్యాలయ ఉద్యోగులమంటూ ఎవరైనా డబ్బులు వసూలు చేసినా, ఉద్యోగాలిప్పిస్తామని మోసం చేయబూనుకున్నా తాట తీస్తామని హెచ్చరించారు.

దర్గా ఉరుసులో ఎమ్మెల్యే

పట్టణంలోని 28వ వార్డులో అజ్మీర్ దర్గా ఉరుసు (గంధం) మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం శివాలయం సమీపంలోని వార్డు సచివాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినా, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. కార్యాలయ వేళల్లో విధులు నిర్వహించకుండా బయటకు వెళ్తే సస్పెండ్ చేస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.



పింఛను పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యేను కలిసిన బాధితురాలు

ప్రజాశక్తి - వినుకొండ : బతికి ఉన్న మహిళను చనిపోయినట్లుగా చూపించడం, బీమా డబ్బులు చెల్లించడం, అనంతరం పింఛను నిలిపివేయడంపై బాధితురాలు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులను గతంలో ఆశ్రయించారు.15 ఏళ్లుగా వితంతు పింఛను తీసుకుంటున్నారు. 2023 అక్టోబర్‌లో ఆమె చనిపోయినట్లుగా రికార్డుల్లో నమోదు చేసి ప్రమాద బీమా పేరిట నామినీ ఖాతాలో డబ్బులు జమ చేశారు. తర్వాతి నెల నుంచి ఆమె పింఛను ఆగిపోయిందని చెప్పారు. తనకు పింఛనును ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు.

ఉచితంగా ఆపరేషన్లు చేయించేలా బాధ్యత తీసుకోవాలి

వైద్య మిత్రలకు, టీం లీడర్లకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

వైద్య మిత్రలకు, టీం లీడర్లకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి అని డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో మంగళవారం నెలవారి వైద్య మిత్ర దే సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య మిత్రలు, టీం లీడర్లు తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు తప్పకుండా రోజుకు మూడుసార్లు వేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఉచిత పథకాన్ని ప్రభుత్వ లక్ష్యం మేరకు మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు. రోగులకు ఉచితంగా ఆపరేషన్ అన్ని పరీక్షలు ఉచితంగా జరిగే విధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రైవేటు నెట్‌వర్క్ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద నమోదు చేసి ఉచిత ఓపీ, దానికి సంబంధించిన పరీక్షలు కూడా ఉచితంగా చేయించాలన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద చికిత్స పొందిన వారికి ఆపరేషన్, మందులు, పరీక్షలు, భోజనం వెళ్లేటప్పుడు ప్రయాణ ఛార్జీలు దగ్గరుండి వైద్యమిత్ర చూసుకోవాలని చెప్పారు. రోగుల దగ్గర ఎటువంటి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పల్నాడు జిల్లాలో అన్ని విధాల రోగులకు సహకరించి జిల్లాని ముందు వరుసలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో టీం లీడర్స్ ఆఫీస్ అసోసియేట్ వైద్య మిత్రలు మాచర్ల బుజ్జి, సాయిబాబు, సుధాకర్, సుబ్బలక్ష్మి, హుస్సేన్, అప్పారావు అశోక్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ వైద్యమిత్రలు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున భారాలు పడతాయని, కావున ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.నళినీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం మస్తాన్‌దర్గా సెంటర్‌లోని కలప అడ్తీల వద్ద గుంటూరు నగర ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విస్తృత సమావేశం జిలానీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నళినీకాంత్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకతతోనే స్మార్ట్‌మీటర్లను వెనక్కి కొట్టగలమని చెప్పారు. ఇటీవల సుందరయ్య నగర్, కోబాల్డ్ పేట తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి వ్యతిరేకత రావటంతో ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. కావున అన్ని ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరారు. నిత్యం కారాలు మిరాయలు నూరుకునే అధికార, ప్రతిపక్ష పార్టీలు అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందం విషయంలో, అదానీ కంపెనీపై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంలో మాత్రం ఇద్దరూ ఒకటేనన్నారు. గత ప్రభుత్వం అదానీతో చేసుకున్న అవినీతి ఒప్పందాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తుందని విమర్శించారు. సిఐటియు తూర్పు నగర కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం కార్మికులపై భారాలు మోపటానికి ఉత్సాహం చూపిస్తుందన్నారు. ప్రజలపై భారాలు మోపే విషయంలో గత ప్రభుత్వంతో పోటీ పడుతుందన్నారు. ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు.ప్రశ్నించడానికి పుట్టిన జనసేన పార్టీకి కార్మికులు సమస్యలు పట్టవా..? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముఠామేస్త్రీలు వెంకటేశ్వర్లు, హుస్సేన్, కృష్ణ, రమణారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నళినీకాంత్

4వరోజుకు క్లాప్ ఆటోడ్రైవర్ల దీక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె శిబిరం మంగళవారం నాటికి నాలుగో రోజు చేరింది. ఈ సందర్భంగా వారు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతు క్లాప్ ఆటో డ్రైవర్లు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు వేతనం రూ.24 వేల 500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పర్యాయములు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమ్మెకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ పట్టించుకోని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారిని ఆప్కాస్‌లో చేర్చాలని కోరారు. అధికారులు కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే జీతాలు వేయించాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులవుతున్న పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, మున్సిపల్ యూనియన్ నాయకులు పి పూర్ణచంద్రరావు, యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్ కృష్ణ, వై శివ, పి శ్రీనివాసరావు, యోహాన్ పాల్గొన్నారు.


4వ రోజు సమ్మెలో పాల్గొన్న క్లాప్ ఆటో డ్రైవర్లు, మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు

ముప్పు తెస్తున్న బిజెపిని వ్యతిరేకించండి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మారిన బిజెపిని వ్యతిరేకించాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అన్నారు. మంగళవారం రాత్రి ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలనీ, మతసామరస్యాన్ని కాపాడాలని కోరుతూ సిపిఎం శ్రేణులు కరపత్రాల పంపిణీ చేసి, విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె కృష్ణ మాట్లాడుతూ బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా మారిందన్నారు. అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ను అవమానపరుస్తూ పార్లమెంటు సాక్షిగా అమిత్ షా వ్యాఖ్యలు చేయడం బిజెపి దిగజారుడుతనానికి నిదర్శనంగా మారిందని ఆయన విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివ శంకరరావు మాట్లాడుతూ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, కులాల మధ్య మతాల మధ్య బిజెపి విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆయన విమర్శించారు. మనువాదాన్ని దేశంలో అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతున్న మోడీ దేశ సమైక్యతను దెబ్బతీసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి పరిపాలన లో ముస్లిం, క్రైస్తవులను రెండవ పౌరులుగా ఉండాలని చెప్పడం సిగ్గుచేటు. అంతేకాకుండా బిజెపి పాలనలోనే మసీదుల పైన, చర్చిలపైన దాడులు అధికంగా పెరిగాయని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల పై అధిక భారాలు వేసే బిజెపిని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాతూర్ గ్రామ కార్యదర్శి డోకిపర్తి రాజేంద్ర బాబు, బుర్ర రాజు, శివ, శ్రీను, సాంబయ్య పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

లక్ష్యాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కే వేరు : ఎస్పీ సతీష్‌కుమార్

మన ప్రవర్తనే మనల్ని నిర్ణయిస్తుంది : సంపూర్ణేష్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాన్ని సాధించిన తర్వాత వచ్చే కిక్కు, అనుభూతిని మాటల్లో వర్ణించలేమని గుంటూరు ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండ్రోజులపాటు నిర్వహించిన 'విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు-2025' మంగళవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నప్పుడే భవిష్యత్ గురించి ప్లాన్ చేసుకోవాలన్నారు. జీవితంలో మీకు నచ్చిన రంగాన్నే ఎంచుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ డ్రగ్స్‌కు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని కోరారు. బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని హితవు పలికారు. యాక్టర్ సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ జీవితంలో మనం ఎదుటి వారితో మాట్లాడే మాటతీరు, ప్రవర్తనే మన స్థాయిని నిర్ణయిస్తుందని అన్నారు. విద్యార్థులందరూ కలలు కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. జీవితంలో మనం ఎదగడానికి ఎవరి సపోర్ట్ అవసరం లేదని, మన మీద మనకు నమ్మకం ఉంటే అదే విజయానికి దరి చేరుస్తుందన్నారు. గుడివాడ జూనియర్ సబ్ రిజిస్ట్రార్ వి.మణి చైతన్య పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాప్రతాలు, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో సినీ నటులు సంపూర్ణేష్‌బాబు, మాట్లాడుతున్న జిల్లా ఎస్పి సతీష్‌కుమార్

కులగణన జాబితాపై సవరణ దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్సీ కులగణన జాబితాలో సవరణల దరఖాస్తులకు జనవరి 12వ తేదీ వరకూ గడువు పొడిగించినట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిఎంసి పరిధిలో పూర్తిఅయిన కులగణన జాబితాలను 2024 డిశంబర్ 26న నగరంలోని 206 వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించటం జరిగిందని, కావున నగర ప్రజలు తమ వివరాలు సరిగా ఉనాయో లేదో పరిశీలించుకోవాలన్నారు. పేర్లు, సబ్ కేటగిరి వివరాలు తప్పుగా ఉన్నా, ఏమైనా అభ్యంతరాలు ఉన్నా 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి, విఆర్ఓలకు లిఖిత పూర్వకంగా అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారించి, తుది జాబితాలో నమోదు చేస్తామని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జాబితాలో తమ వివరాలను సమగ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.


పరుగు పందెంలో అభ్యర్థులు

కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం పురుష అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 315 మంది హాజరవగా, వారిలో 50 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుతిరిగారు. మిగిలిన 265 మంది అభ్యర్థులకు శరీర కొలత పరీక్షలు నిర్వహించగా వారిలో 23 మంది అనర్హులయ్యారు. మిగిలిన 242 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 28 మంది అనర్హులు కాగా 214 మంది తదుపరి పరీక్షల కొరకు అర్హత పొందారు. 214 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా వారిలో 133 మంది అర్హత సాధించారు. 214 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా వారిలో 194 మంది అర్హత సాధించారు. 265 మంది కానిస్టేబుల్ అభ్యర్థు లకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించగా వారిలో 196 మంది అర్హత సాధిం చగా మిగతా 69 మంది అనర్హతకు గురయ్యారు. అదనపు ఎస్పిలు కె.సుప్రజ, హనుమంతు పాల్గొన్నారు.



జాతీయ యువజనోత్సవాలకు వర్సిటీ విద్యార్థులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని విద్యార్థులు మార్చి 5వ తేదీన నోయిడా లోని అమిటీ యూనివర్సిటీలో జరిగే జాతీయ యువజన ఉత్సవ పోటీలలో పాల్గొననున్నట్లు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధర రావు తెలిపారు. డిసెంబర్ 26 నుంచి 30వ తేదీ వరకు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ యువజన ఉత్సవాల పోటీలలో విశ్వవిద్యాలయ విద్యార్థులు ఆరు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థులను అభినందించిన వీసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సౌత్ జోన్ స్థాయిలో వర్సిటీ పేరు ప్రతిష్టలను పెంచిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ఆ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య యస్ మురళీ మోహన్, డాక్టర్ రమీ బేగంలను అభినందించారు. యువజన ఉత్సవాలలో వర్సిటీ విద్యార్థులు స్పాట్ ఫోటోగ్రఫీ, మెహందీ, మైమ్, ఇన్ స్టాలేషన్, కార్టూనింగ్ విభాగాల్లో పతకాలు సాధించినట్లు యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను విసి గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి .సింహాచలం తదితరులు అందజేశారు.



బియ్యం ఇతర నిత్యావసరాలను అందిస్తున్న విద్యార్థులు, రోటరీక్లబ్ ప్రతినిధులు

పేద విద్యార్థుల కోసం 'గుప్పెడు బియ్యం'

ప్రజాశక్తి - చిలకలూరిపేట

గుప్పెడు బియ్యం అనే నినాదంతో స్థానిక శ్రీసాదినేని చౌదరయ్య స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్వింటాన్నర బియ్యాన్ని మార్టూరులోని శ్రీ శారదానికేతన్ (ఆర్ఫన్ స్కూల్) విద్యార్థులకు మంగళవారం అందించారు. కార్యక్రమంలో కె.సుబ్బారావు, ప్రభాకర్‌రెడ్డి, బాషా, చెంచు పున్నయ్య పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ దానియేలు

రెవెన్యూ సమస్యలపై 30 అర్జీలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించగా పలు సమస్యలపై 30 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ దానియేలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో స్థితిగతులపై తహశీల్దార్ పరిశీలించారు. సర్పంచ్ గుడిపూడి రాజు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, మాజీ ఎంపీటీసీ ముంతాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



నీరు వృథా చేస్తే కుళాయికి డమ్మీ : కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల

మున్సిపల్ కుళాయిల నుండి వచ్చే నీటిని వృథా చేస్తే సదరు కుళాయిలను డమ్మి చేస్తామని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు హెచ్చరించారు. సచివాలయ సిబ్బందితో కలిసి 18వ వార్డులో మంగళవారం పర్యటించిన ఆయన పలు చోట్ల కుళాయిల నుండి నీరు వృథాగా పోవటాన్ని గమనించారు. మున్సిపల్ నీరు అవసరం లేని వారు డమ్మి చేయించుకోవాలన్నారు. నీరు వచ్చేటప్పుడు అవసరమైన మేరకు పట్టుకుని ట్యాప్ ద్వారా కంట్రోల్ చేసుకోవాలన్నారు. అనవసరంగా నీటిని వృథాగా వదిలితే వారి ట్యాప్స్‌ను డమ్మి వేయాలని సిబ్బందిని ఆదేశించారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలి

ప్రజాశక్తి- మాచర్ల

అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అందించాలని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కొమెర వీరాస్వామి భవన్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ల పూర్తిపై సిఎం హామీనిచ్చి ఏడు నెలలైనా ఇంకా నెరవేరలేదన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించి, ఇళ్ల నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున కేటాయిస్తామనే హామీనీ నిలబెట్టుకోవాలన్నారు.

పంటల బీమా, ఈ-క్రాప్ నమోదు చేసుకోండి..



ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పత్తి పంట వేసిన రైతులు ఎండ సమయంలోనే పత్తిని విరుచుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి కె.లక్ష్మారెడ్డి సూచించారు. మండల పరిధిలోని కొత్తూరు, తాళ్లపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి చివరి దశలో ఉన్నదని, ఉదయం పూట మంచు కురుస్తున్నందున ఎండ వచ్చే సమయంలోనే పత్తిని విరుచుకోవాలని చెప్పారు. అక్కడక్కడ వేసిన రాగి పంటలో కలుపు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరిగ పైరులో కూడా కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కంది పైరు పూత, పిందే దశలో ఉందని, అక్కడక్కడ శనగపచ్చ పురుగును గమనించిచామని చెప్పారు. నివారణకు లీటరు నీటికి 2.5 మీల్లీలీటర్ల చొప్పున క్లోరిఫైరిపాస్ మందును కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారు మడులను పోసిన వారు తగిన జాగ్రత్తలు తీసుకోని 25 నుండి 30 రోజుల నారును వేసుకోవటం మంచిదని చెప్పారు. ఒక చదరపు మీటరుకు కనీసం 40 దుబ్బులు ఉండేలాగా నాటుకోవాలని, పురుగు మందులను, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ద్వారా వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి ఒ.అభిషిక్తవర్మ, కరుణానాయక్ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నాదెండ్ల

పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలంలో అప్పాపురంలో మంగళవారం నిర్వహించారు. పత్తి, అంతర్ పంటగా సాగైన మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్రం డిడిఎ ఎం.శివకుమారి వివరించారు. శనగ, పొగాకు పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రలను నరసరావుపేట ఎడిఎ పి.మస్తానమ్మ వివరించారు. కందిలో పూత, పిందే రాలకుండా మల్టీకే (13:0:45) ఒక కిలో, ఫార్ములా 4 (మ్యాక్స్) అరకిలో చొప్పున పిచికారి



చేయలన్నారు. పల్నాడు జిల్లా ఫ్యూచర్ జనరల్ కంపెనీ డిస్టిక్ మేనేజర్ లింగయ్య మాట్లాడుతూ వరి సాగుదార్లంతా ఈనెల 15వ తేదీలోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో చేరాలని కోరారు. ఎకరా వరికి రూ.630 చొప్పున కామన్ సర్వీస్ సెంటర్ లేదా బ్యాంకు ద్వారా ప్రీమియం నగదు చెల్లింస్తే బీమా వర్తిస్తుందన్నారు. బ్యాంకు ద్వారా రుణం పొందిన రైతులకు బ్యాంకులే ప్రీమీయం వసూలు చేసి బీమా సంస్థకు చెల్లిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఏవో ఎ.హరిప్రసాద్, సర్పంచ్ నెల్లూరి హరిబాబు, వ్యవసాయ విస్తరణాధికారి బి.జీవన్ నాయక్, గ్రామ ఉద్యాన సహాయకులు నాగరత్నం కుమార్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని గారపాడు, హుస్సేన్ నగరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖాధికారి శాంతి మాట్లాడుతూ రబీలో వేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని, రైతుసేవా కేంద్రాల్లో వ్యవసాయ/ఉద్యాన సహాయకులను సంప్రదించాలని సూచించారు. కందిలో కాయ ఈగ నివారణకు పిందె దశలో థయాక్లో ప్రిడ్ 140 మిల్లీలీటర్లు లేదా డెల్టామెత్రిన్ 180 మిల్లీ లీటర్లు లేదా డైమిథోయేట్ 400 మిల్లీ లీటర్లు చొప్పున ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు యశస్విని, రాజు, యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నందిగామలో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పైరు 40-50 రోజుల దశలో ఉందని, పైరు కాండం తొలిచే



పురుగు నివారణ కోసం కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 4 కిలోలను మొక్క మొవ్వలో వేసుకోవాలని సూచించారు. లేదా పైపాటుగా కోరాజెన్ 60 మిల్లీలీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. కత్తెర పురుగును గమనిస్తే ఈమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు లేదా తయోమెథాక్సామ పురుగు మందునుపై పాటుగా పిచికారి చేయాలని చెప్పారు.



విద్యార్థులకు రోటరీక్లబ్ ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి- మాచర్ల

రోటరీ క్లబ్ సేవలు అమూల్యమైనవని శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి (ఎస్‌కెబిఆర్) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలయ్య అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌కెబిఆర్, జూనియర్ కాలేజ్, దుర్గి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, మాచర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమైన 400 స్టీల్‌ప్లేట్లకుపైగా బహూకరించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కళాశాల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని రోటరీ 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్, విద్యార్థుల హాజరుతో పాటుగా ఉత్తీర్ణత శాతం కూడా పెరుగుతుందని, ప్రోగ్రాం కన్వీనర్ నాగుర్ వలి, రోటరీ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుర్గి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణు, హెచ్ఎం సఖీనాబేగం, రోటరీ సభ్యులు తుమ్మల సత్యప్రసాద్, రాధ, ఇక్కుర్తి శంకర్, ఆలేటి కోటేశ్వరరావు, మస్తాన్‌వలి, బంగారుబాబు, కర్నాటి శ్రీనివాసరావు, చిట్టేటి నాగేశ్వరరావు, ఇక్కుర్తి కనుకశ్రీ పాల్గొన్నారు.



కేసులకు భయపడం

భవిష్యత్‌లో వైసిపి శ్రేణుల చర్యలనూ మేం నియంత్రించలేం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : అడ్డగోలు అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో వైసిపి కార్యకర్తల చర్యలనూ తాము నియమత్రించలేమని వ్యాఖ్యానించారు. స్థానిక సబ్ జైలులో ఉన్న వైసిపి కార్యకర్తలను మంగళవారం పరామర్శించిన ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలం కొత్తపల్లి సర్పంచ్, వైసిపి నాయకులు గంటా కోటేశ్వరరావు, ఆయన సోదరులు కొండలు, చిన్న కోటేశ్వరరావుపై టిడిపి నాయకులు అక్రమ కేసులు బనాయించిన కారణంగా వారు రిమాండ్‌లో ఉన్నారన్నారు. క్రిస్మస్ పండుగ, నూతన సంవత్సరం సందర్భంగా చర్చిలో జరిగే ప్రార్థనలకు వైసిపికి చెందిన 35 కుటుంబాలు వెళ్లకుండా టిడిపికి చెందిన వారు అడ్డుకున్నారన్నారు. రొంపిచర్ల పోలీసులు జోక్యం చేసుకొని వైసిపికి చెందినవారు కూడా ప్రార్థనలు చేసుకునేందుకు అవకాశం కల్పించినా టిడిపికి చెందినవారు అడ్డుకున్నారన్నారు. ఆ రోజు జరిగిన చిన్న గొడవను ఆధారం చేసుకుని 324 కేసు నమోదు చేశారని, దాన్ని 326 సెక్షన్‌గా మార్పు చేసి సర్పంచ్, అతని ఇద్దరు సోదరులను అరెస్టు చేశారని అన్నారు. వచ్చే నెలలో తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలకు వచ్చి కార్యకర్తలకు భరోసా కల్పిస్తారని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఐ.రంగారెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, డి.పెదసాంబిరెడ్డి, పి.హనిమిరెడ్డి ఉన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి - రెంటచింతల : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలో రూ.50 లక్షల ఉపాధి హామీ నిధులతో మూడు కాలనీల్లో నిర్మించిన సిసి రోడ్లను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ముఖద్వారాన్ని ప్రారంభించారు. సుమంత్‌రెడ్డి, ఆదిరెడ్డి, అబ్బిరెడ్డి, రామకృష్ణ, బాబు, రాజారెడ్డి పాల్గొన్నారు.



కాల్వ కట్ట వాసులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ పరిధిలోని కఠెవరం కాలువ కట్ట వెంట నివసిస్తున్న వారికి అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పల్లికొండ రవికుమార్, పల్లికొండ రత్నం సహకారంతో సంచార జాతులకు సంబంధించిన 13 కుటుంబాల వారికి మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దోమల నియంత్రణ, గాలి ద్వారా వ్యాపించు క్షయ వ్యాధి లక్షణాలు వాటి జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి ,స్నిగ్ధశివ గణేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రవీణ్ పాల్, పుల్లయ్య, గంగోలు శ్రీలత పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్

గుంటూరులో కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించే నైతిక హక్కు లేదని చెబుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఒన్ టవున్ నుంచి కాంగ్రెస్ కార్యాలయం వరకు జరిగిన ఈ ప్రదర్శనలో గో బ్యాక్ నరేంద్ర మోడీ అని నినాదాలు చేశారు. "నవ సత్యాగ్రహం" పేరుతో గో బ్యాక్ మోడీ అంటూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. విభజన చట్టంలో ఉన్న హామీలను ఏమాత్రం అమలు చేయకుండా గత 10 ఏళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీకి రాష్ట్రంలోని టిడిపి, జనసేన స్వాగతం పలకడం విడ్డూరంగా ఉందని పిసిసి అధికార ప్రతినిధి మస్తాన వలి అన్నారు. ఉందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిందన్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు లేవని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్న నరేంద్ర మోడీ ఏ మొహం పెట్టుకొని విశాఖ జిల్లాకు వస్తున్నారని



లాలాపేట హిమనీ సెంటర్ వద్ద ర్యాలీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రశ్నించారు. హోం శాఖ మంత్రి అమిత్ షా సాక్షాత్తు భారత రాజ్యాంగాన్ని, పటిష్ట రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని ఆయన గుర్తు చేశారు. తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవ్వకుండా కాపాడుతానని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రపతి జోక్యం చేసుకొని అమిత్ షా ను బర్తరఫ్ చేయాలన్నారు. మోడీ విశాఖ స్టీల్ ప్లాంట్ పై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. అమిత్ షా ను కాపాడుతున్నందుకు భారతజాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పారితోషకాలు అందించిన మాజి ఎమ్మెల్యే గోగినేని ఉమ

ఉన్నత చదువులతో లక్ష్యం సాధించాలి

దొడ్డపనేని ఇందిర జయంతి వేడుకల్లో గోగినేని ఉమ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ రాజకీయ నాయకురాలు దొడ్డపనేని ఇందిర 88వ జయంతి వేడుకలను తెనాలి కొత్తపేటలోని శ్రీమతి దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి మాజి ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ మంగళవారం పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. తెనాలి శాసనసభ్యురాలిగా, గుంటూరు జిల్లాపరిషత్ ఛైర్పర్సన్‌గా దొడ్డపనేని ఇందిర సుపరిచితురాలని పాఠశాల ఇన్చార్జి హెచ్ ఎం నాగమణి అన్నారు. తన తల్లి రాజకీయ శైలిని గోగినేని ఉమ పుణికిపుచ్చుకుని తెనాలి శాసన సభ్యురాలిగా తెనాలి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. గతేడాది అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల 10వ తరగతి విద్యార్థినీలు పి రూపశ్రీ, ఎస్ నందిని, షేక్ ఫర్వాన, అఫీసా లకు పారితోషికాలు అందజేశారు. పాఠశాలలో బాలికలకు పండ్లు, పూలు అందజేశారు. విద్యార్థి దశ నుంచి మంచి ప్రణాళిక సిద్ధం చేసుకొని, ఉన్నత చదువులు ద్వారా సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని గోగినేని ఉమ విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాసరావు, గుమ్మడి రమేష్, ఈదర వెంకట పూర్ణచందు, నేలటూరి బెన్ను, కొడాలి శ్రీనివాసరావు, ఉయ్యూరు రాజ శేఖర్ రెడ్డి, దేవినేని రమాదేవి, బి గోవర్ధిని కుమారి, వి శ్రీలక్ష్మి, గవిని దినేష్, నెలటూరి శాస్త్రి పాల్గొన్నారు.



గెలుపొందిన మేన్షన్స్ దుగ్గిరాల టీం సభ్యులు

సెమీస్‌కు దుగ్గిరాల క్రికెట్ టీం

ప్రజాశక్తి - దుగ్గిరాల

సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక కొత్త రఘురామయ్య డిగ్రీ కాలేజ్ జరుగుతున్న క్రికెట్ పోటీలలో దుగ్గిరాల మ్యాన్షన్స్ 90 టీం వరుస విజయాలతో సెమీసెమిస్‌కు చేరుకుంది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్లో మెన్షన్ టీమ్ అంగన్వాడి టీంను ఏడు పరుగుల తేడాతో ఓడించింది. బుధవారం సెమీ ఫైనల్‌లో ఈ టీం ఈమని గ్రామానికి చెందిన బ్లూ స్టార్ టీంతో ఆడవలసి ఉన్నది. గెలుపొందిన టీమ్‌ను సంక్రాంతి సంబరాల నిర్వాహకులలో ఒకరైన ఎన్నారై జంపాల సుబ్బారావు అభినందించారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల

కారుణ్య నియామకానికి ఎమ్మెల్యే హామీ

బాధిత కుటుంబానికి రూ.16లక్షల చెక్కు అందజేసిన ధూళిపాళ్ల

ప్రజాశక్తి - పెదకాకాని :విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన మండలంలోని వెంకటకృష్ణాపురం గ్రామస్తుడు అడుసుమలి రాజేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ప్రజలకు తాను అండగా ఉంటామన్నారు. గత సంవత్సరం ఏప్రిల్‌లో విద్యుత్ శాఖ ఉద్యోగి మరమ్మతు పనిలో షాక్ తగిలి మృతి చెందాడన్నారు. అనాడు అధికారంలో ఉన్న వైసిపి హయంలో విద్యుత్ శాఖ అధికారి నిర్లక్ష్యంతో బలైన ఉద్యోగి కుటుంబానికి మద్దతుగా పెదకాకాని టీడీపీ చేసిన పోరాటం ఫలించిందని బాధిత కుటుంబానికి నాడు విపక్షంలో అండగా నిలిచి నేడు సాయం అందేలా కృషి చేశారన్నారు. నాడు రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని, నేడు వివిధ క్లెయిమ్స్ ద్వారా విద్యుత్ శాఖ నుండి బాధిత కుటుంబానికి రూ.16.00లక్షల లబ్ధి చేకూర్చామన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ నాయకులతో కలసి చెక్కు ద్వారా సాయాన్ని అందచేశారు. కారుణ్య నియామకం క్రింద కుటుంబ సభ్యులలో వారు నిర్ణయించుకున్న వారికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణీకులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని మంగళగిరి నుండి తెనాలి, గుంటూరు వెళ్లే ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా బహుమతులను మంగళవారం మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో అందజేశారు. గత నెల మూడో తేదీ నుండి, ఈనెల మూడో తేదీ వరకు ప్రయాణించిన టిక్కెట్ల వివరాలతో లక్కీ డీప్ ద్వారా బహుమతులు పొందిన ఐదుగురు మహిళలకు చీరలను మంగళగిరి మంత్రాల షాపింగ్ మాల్ ప్రొప్రైటర్ బి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రయాణికులను ప్రోత్సహించే విధంగా మంగళగిరి ఆర్టీసీ డిపో నిర్వహించటం సంతోషించ తగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి ఆర్టీసీ డిపో సూపర్డెంట్, జె. పూర్ణిమ,డిప్యూటీ సూపరింటెండెంట్ సిహెచ్, ఐ, వి, ఎస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



బహుమతి పొందిన మహిళలకు చీరలను



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్‌కమిషనర్ శకుంతల

సర్వీస్ ప్రొవైడర్స్ మొదటి దశ నమోదు

ప్రజాశక్తి - మంగళగిరి

మెప్మా, హోమ్ ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్1ను మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కే శకుంతల మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల ప్లంబర్స్ కార్పెంటర్స్, ఎలక్ట్రీషియన్లు, ఏసీ గీజర్, టీవీ మెకానికులు తదితర సేవలు అందించే వారు నమోదు చేసుకొనుట ద్వారా వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందించి హోమ్ ట్రయాంగిల్ ప్లాట్ఫామ్ ద్వారా జీవనోపాధి కల్పించబడుతుందని తెలిపారు.

ఉచితంగా కంప్యూటర్ లాంగ్వేజ్ కోచింగ్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని వీవర్స్ కాలనీ రెండో లైన్లలో గల శ్రీ దామర్ల త్యాగరాజు అండ్ కోమల జ్ఞాన కేంద్రం వారిచే గ్రంథాలయములో ఉచితంగా పైతాన్ కంప్యూటర్ లాంగ్వేజ్ కోచింగ్ ప్రారంభమవుతుందని లైబ్రేరియన్ గోలి ధర్మతేజ మంగళవారం తెలిపారు. ఆసక్తిగల యువతి, యువకులు బ్యాచ్ ప్రారంభమవుతుందని, తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సెల్ నెంబర్ 7780617445 సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే పథకంలో నమోదవ్వండి : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టం నమస్తే పథకంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మలమురుగు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే కార్మికులు అందరు పథకమునకు సంబంధించి మీ మీ సచివాలయాల్లో సంప్రదించి జనవరి 10 లోగా నమోదు చేసుకోవాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనర్ అలీం భాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా కేంద్రం ఈ పథకం ప్రవేశపెట్టిందని వివరించారు. భూగర్భ డ్రైనేజి శుభ్రపరుచు కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్లు, ఈ పథకంలో నమోదు కావాలని కమిషనర్ తెలిపారు. తద్వారా నమోదైన వారికి ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలు అందుతాయని, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రెట్టింపు వైద్య సహాయం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్నినగర పాలకసంస్థ పరిధిలోని కార్మికులందరు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న ఆర్‌ఒ రాంప్రసాద్

కూరగాయల వ్యాపారుల ఆందోళన

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ కాంప్లెక్స్‌లోని మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్లో కొందరు వ్యాపారులు మంగళవారం ఆందోళన చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నడూ లేని అడ్డంకులు అధికారులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ట్రాఫిక్‌కు అంతరాయం అంటూ తరచుగా కొన్ని కూరగాయల దుకాణాల వ్యాపారాలను వేధింపులకు గురి చేస్తున్నారని, లక్షలు వెచ్చించి మున్సిపల్ కాంప్లెక్స్‌లో షాపులు కొనుగోలు చేశామని, అయితే వ్యాపారం నిర్వహణలో మాత్రం తరచూ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పట్టణంలో అధికంగా ఉందని, ముఖ్యంగా మున్సిపల్ మార్కెట్లో కొన్నిచోట్ల వ్యాపారులు రోడ్డుకు అడ్డంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, వారిని నియంత్రించేందుకు మాత్రమే ప్రయత్నిస్తున్నామని, దానిలో భాగంగానే ట్రాఫిక్ అంతరాయం లేకపోయినా చూడాలని వ్యాపారం హెచ్చరించామని చెప్పారు. వ్యాపారుల ఆరోపణల్లో వాస్తవాలు లేవన్నారు.

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి : ఈ నెల 10 వ తేదీన జరగనున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ముక్కోటి ఏకాదశి ఉత్సవ ఏర్పాట్లను నగర పాలక సంస్థ కమిషనర్ అలీం భాషా, ఆలయ ఈ ఓ రామ కోటి రెడ్డి తో మంగళవారం సాయంత్రం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్ల పరిశుభ్రత, రోడ్లపై ఏర్పడిన గుంటలు, తాగునీటి సౌకర్యం మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు తదితర అంశముల పై అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె. శకుంతల దేవి, డి ఈ ఈ రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి రూరల్ : శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ పురం దేవాల యంలో 52వ ముక్కోటి ఏకా దశి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యని ర్వహణ అధికారి వి అనుపమ మంగళవారం తెలిపారు. జనవరి 10న ఉదయం 4:30 నుంచి ఉత్తర ద్వారలో గరుడవాహనంపై నిర్వహించే స్వామి, అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొని భక్తులు దక్షిణావత తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. సుమారు 7 వేలమంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంభం హరిబాబు పాల్గొన్నారు.



చేబ్రోలులో గ్రామ సభ

ప్రజాశక్తి - చేబ్రోలు

మంగళవారం చేబ్రోలు పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగినది. సభలో సర్పంచ్ పి వినితరాణి మాట్లాడుతూ గ్రామ సభలో 19 విషయాలను ఎజెండా అంశాలుగా చర్చించి 2025-2026 గ్రామ అభివీద్ధి ప్రణాళిక ఆమోదించటం జరుగుతుందని అన్నారు. జమ ఖర్చుల ఆమోదం తర్వాత ఈవో పి ఆర్ అండ్ ఆర్‌డిటి ఉషారాణి గ్రామ సాధారణ బడ్జెట్ చదివి వినిపించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధిలైట్లు, పచ్చదనం, మరుగుదొడ్ల నిర్మాణం వాడకం , ఉపాధి హామీ పథకం గురించి , వివరించి చర్చ జరిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి కె శ్రీనివాసరావు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో రమేష్ హాస్పిటల్స్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న హాస్పిటల్ హెచ్ఆర్ మేనేజర్

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం గుంటూరు లోని 'రమేష్ హాస్పిటల్స్' వారు ఫార్మసిస్ట్ పోస్టులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు విశేష స్పందన వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ ఇంటర్వ్యూలకు డి.ఫార్మసీ విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులను ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు హెచ్.ఆర్ మేనేజర్ అనూష దాసరి తెలిపారు. ఎంపికైన వారికి రూ.1.56 లక్షల వార్షిక వేతనం, ఇతర అలెవెన్స్‌లు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సమావేశం లో చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్. ఎస్ మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ దేసు బ్రహ్మ శ్రీనివాసరావు, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

మలినేనిలో 36 గంటల ఐటి హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు


వారు తయారు చేసిన ప్రాజెక్టులను గురించి వివరిస్తున్న విద్యార్థినులు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజి నీరింగ్ కాలేజిలో మంగళవారం సిఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నులకు మేక్‌స్కిల్డ్ కంపెనీ ఆధ్వర్యంలో 36 గంటల ఐటి హ్యాకథాన్ నిర్వహిం చారు. కార్యక్రమానికి జ్యూరీ సభ్యులుగా ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ఇంకుబేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ శోభ, శ్రీఖా సంస్థల సిఇఒ బి.నాగమునేష్ హాజరయ్యారు. హ్యాకథాన్‌లో మొత్తం 23 టీములు పాల్గొనగా ఐదు టీములు విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థినుల సృజనాత్మకత, ప్రతిభను ఇలాంటి ఇన్నోవేటివ్ కార్యక్రమాల ద్వారా వెలికితీసి వారిని మరింత ప్రోత్సహించా లన్నారు. డాక్టర్ కె.శోభ మాట్లాడుతూ నేటి విద్యార్థినులే భావి తరాలను తీర్చిదిద్దే మహిళలని, కావున ప్రతి రంగంలో మహిళా సాధికారత కోసం కృషి చేసే మలినేని సంస్థలను అభినందించారు. మునేష్ మాట్లాడుతూ నేటి పోటీ రంగంలో విద్యార్థినుల విశ్లేషణాత్మక పరిశోధనలు సమాజానికి ఉపయోగకరంగా ఉండేలా చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, సిఎస్ఈ హెడ్ డాక్టర్ జి.రామస్వామి, మేక్‌స్కిల్డ్ సిఇఒ పి.మధు, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న డాక్టర్ హనుమాన్‌సింగ్, ప్రొఫెసర్ నాగభూషణ్ తదితరులు

విజ్ఞాన్స్, ఎన్ఐపిహెచ్ఎంల మధ్య ఎంఒయు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్‌హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపిహెచ్ఎం)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, జాయింట్ డైరక్టర్ డాక్టర్ విధు కేపీలతో వర్సిటీ వీసీ నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వీసీ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఎన్ఈపీ 2020లో పొందుపరిచిన మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీస్ (ఎమ్ఈఆర్‌యూ) కాన్సెప్ట్‌ను, అకడమిక్ ప్రోగ్రామ్స్‌ను, కరిక్యులమ్ డిజైన్‌ను చేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్, పేటెంట్స్, ప్రాజెక్టులు, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతోపాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సింపోసిసమ్స్, సెమినార్‌లు, ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఎన్ఐపీహెచ్ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాస్టర్స్, పీహెచ్‌డీలు పూర్తి చేయడానికి కావలసిన సహకారాన్ని అందిస్తామన్నారు. డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

12 నుండి జిఎంసి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే, తదితరులు

గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 15వ తేదీ వరకూ ఎన్‌టిఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు నిర్వహి స్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సంబరాలకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్‌సజిలా, కార్పొరేటర్లు, అధికారులు ఎన్‌టిఆర్ స్టేడియంలో బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నూతన ఏడాది జిఎంసి ఆధ్వర్యంలో తెలుగు సంస్కతి, సంప్రదా యాలు ఉట్టిపడేలా నాలుగు రోజుల పాటు ఈ సంబరాలు నిర్వహించనున్నామని తెలియజేశారు. పోటీల్లో పాల్గొనే వారు మంగళవారం సాయంత్రం నుండి ఎన్టీఆర్ స్టేడియంలో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, ఈ వేడుకల నిర్వహణకు 7గురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులతో కమిటి ఏర్పాటు చేసి, సంబరాలను పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు. సంబరాల్లో నిర్వహించే పోటీల్లో విజేతలకు 15వ తేదీన బహుమతులు అందిస్తామన్నారు. మీడియా మిత్రులకు క్రికెట్, షటిల్ పోటీలు ఉంటాయన్నారు. 12న ఉదయం 9 నుండి 11 గంటల వరకు ముగ్గుల పోటీలు (మహిళలకు మాత్రమే), మెహంది (మహిళలకు, పిల్లలకు), 13న ఉదయం 6 నుండి 11 గంటల వరకు విఐపిలకు పూర్ణకుంభ స్వాగతం, సన్నాయిమేళం, భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులు, ఫుడ్‌స్టాల్స్ ప్రారంభం, భోగి పళ్ళు, టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ పోటీలుంటాయన్నారు. సాయంత్రం 5 నుండి 10 గంటల వరకు తంబోలా, సాంప్రదాయ వస్త్ర పోటీలు (మహిళలు, చిన్న పిల్లలు), చెక్కభజన, కూచిపూడి, ఫోక్ డ్యాన్స్, వాహనాలు డీ డ్యాన్స్ జరుగుతాయి. 14న ఉదయం 7 నుండి 10 గంటల వరకు గంగిరెద్దుల విన్యాసాలు, ఎద్దుల ప్రదర్శన, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, కర్రసాము, సాయంత్రం 4 నుండి 10 గంటల వరకు కోలాటం, స్టార్ మ్యూజికల్ నైట్, కాంతారయాక్ట్, జగలర్స్, ఎక్స్ ట్రా స్కిట్.. 15న సాయంత్రం 3:30 నుండి 10:30 గంటల వరకు గాలి పటాలు ఎగుర వేయటం, ఫ్యూజన్ డ్యాన్స్, ప్రాసమణి ప్రోగ్రాం, మ్యాజిక్ షో (ఇల్ యుజన్ షో), క్లాసికల్ డ్యాన్స్, ఫోక్ డ్యాన్స్, వాసవి ఆర్కెస్ట్రా జరుగుతాయి.కావున నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటీప్లానర్ రాంబా బు, డిసిపి సూరజ్ కుమార్, సిఎంఒ హెచ్ డాక్టర్ అమృతం, కార్పొరేటర్లు ఈ.వరప్రసాద్, వి.శ్రీరామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి

రెండోరోజుకు రిలే దీక్షలు - వ్యకాస, ఆవాజ్, ఇతర ప్రజా సంఘాల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు


మద్దతుగా మాట్లాడుతున్న వ్యకాస, ఆవాజ్ నాయకులు ఈమని అప్పారావు, ఎంఎ చిష్టీ

అంగన్వాడీ హెల్పర్లకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని, 42 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎ చిష్టి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు 42 రెండ్రోజులపాటు నిరవధిక సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాదాపు సంవత్సరం నుండి సాచివేత ధోరణి అనుస రించటం సరికాదన్నారు. ప్రస్తుత అధికార పార్టీ నాయకులు గతంలో ప్రతిపక్షంలో ఉండగా సమ్మె శిబిరాలకు వచ్చి అంగన్‌వాడీల సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారం చేపట్టి ఆరు నెలలు అవుతున్నా ఇంత వరకూ పట్టించుకోలేదన్నారు. తక్షణమే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సమ్మె ఒప్పందాల ప్రకారం ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికారులు జిల్లాలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టులకు ఇంట ర్వ్యూలు నిర్వహించి 18 నెలలు అవుతునా ఇంత వరకూ నియామక ప్రక్రియ పూర్తి చేయలేదని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించి, పోస్టింగ్‌లు ఇవ్వకపో వటం అన్యాయం అన్నారు. ఇప్పటికీ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దె బిల్లులు, ఈవెంట్స్ బిల్లులు చెల్లించక పోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. నిరంతరం పెరుగుతున్న ధరలతో కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా ఇబ్బందులు పెట్టడం విచారకరమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తే గ్రాట్యుటీ ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలుపరచాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. రెండో రోజు దీక్షలకు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ.వి.ఎన్. కుమారి అధ్యక్షత వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పద్మ, మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు జి రమణ,ఏ కళ్యాణి, ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు జి.శేషగిరి, సిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి ఎన్ రమేష్ బాబు, తాడేపల్లి మండల కార్యదర్శి వేముల దుర్గారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ రెండోరోజు దీక్షలకు మద్దతు తెలిపారు.

ఎఎన్‌యు క్రికెట్ జట్టుకు 'చలపతి' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థి కెఎస్ఎస్ సాత్విక్ ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రా క్రికెట్ అండ్-19 రాష్ట్ర జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తమ కళాశాల విద్యార్థి సాత్విక్ వర్సిటీ జట్టుకు ఎంపికవటం గర్వకారణం అన్నారు. సందర్భంగా సిఎస్ఈ విభాగా ధిపతి డాక్టర్ ఎ.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, సిబ్బంది సాత్విక్‌ను అభినందించారు.

అప్కో వస్త్రాలపై 30శాతం తగ్గింపు

ప్రజాశక్తి-గుంటూరు

అప్కో విక్రయశాలలు అన్నిటిలో సంక్రాంతి పండుగ సందర్భంగా అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు అప్కో విజయవాడ మండల వాణిజ్య అధికారి డి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మాదవరం, వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి, మంగళగిరి చేనేత చీరలు, బెడ్‌షీట్లు, లుంగీలు, టవళ్లు, రెడీమేడ్ దుస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. అప్కో విక్రయశాలలతోపాటు, ఆప్కో హ్యాండ్లూమ్స్.కామ్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ సంస్థలలో కొనుగోలు చేసే సదుపాయం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి, చేనేత పరిశ్రమకు చేయూత ఇవ్వాలని కోరారు.